క్లుప్తంగా

నగర పంచాయతీకి ట్రక్కు బహూకరణ



అల్లూరు: నగర పంచాయతీకి పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తం కేఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ కందల రాజారెడ్డి ట్రాక్టర్ ట్రక్కును బహూకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమిషనర్ ఉమామహేశ్వర్‌రావుకు ట్రస్ట్ సభ్యుడు కమల్ సింగ్ ట్రక్కును అందజేశారు. ట్రక్‌ను బహూకరించిన దాతకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పరారైన విద్యార్థి అప్పగింత

ఉదయగిరి: గండిపాళెం గురుకుల పాఠశాల నుంచి పరారైన 9వ తరగతి విద్యార్థి వడ్లపల్లి వెంకటేశ్వర్లును తల్లిదండ్రులు సుమలత, శీనయ్యకు ఎస్సై శ్రీనివాసులు ఆదివారం అప్పగించారు. గండిపాళెం గురుకులం నుంచి శనివారం మధ్యాహ్నం ముగ్గురు విద్యార్థులు పరారవగా, అందులో ఇద్దరిని సాయంత్రం ఉపాధ్యాయుడు గుర్తించి గురుకులానికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. గురుకులం ప్రిన్సిపల్ ఫిర్యాదు మేరకు పోలీసులు మరో విద్యార్థి వడ్లపల్లి వెంకటేశ్వర్లు పరారీ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయగా శనివారం రాత్రి నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం బద్వేల్ బస్టాండ్‌లో విద్యార్థి ఉండగా బంధువులు గుర్తించి ఉదయగిరి పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సంబరాలు



సీతారామపురం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించడంపై సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు ఎమ్మార్పీయస్ జిల్లా నాయకుడు నేలటూరి జాషువా, మండల కన్వీనరు కొడకటికంటి కిరణ్, కాశిపోగు రాజేష్, ఎంఈఎఫ్ నాయకులు రమణయ్య, విజయ్, జయరావ్, ఇశ్రాయేల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాల వితరణ



కావలి: పట్టణంలోని వెంగళరావునగర్‌లోని డీఆర్ విశ్వోదయ సేవా సమితి కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు రూ.60 వేల విలువ చేసే నిత్యావసర సరుకులను ఆదివారం పంపిణీ చేశారు. సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు అభినందనలు



అల్లూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రజనికాంత్‌ను ఎంపీపీ శశిరేఖ శాలువాతో సత్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకోవడంపై అభినందనలు తెలిపారు.

క్రీడాకారులకు సన్మానం



కలిగిరి: స్థానిక గ్రామసచివాలయంలో టిక్నో ఫ్రెండ్స్ అసోసియేషన్, పంచాయతీ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఆదివారం ఘనంగా సత్కరించారు. తొలుత మహాత్మ గాంధీ విగ్రహాన్ని జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం అంతర్జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించిన వనిపెంట శ్రావణి, జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్, జూడోలో పతకాలు సాధించిన కుట్టుబోయిన వేదవర్షిణి, జిర్రా సిసింద్రిరెడ్డిని సత్కరించారు. ఎస్సై ఉమాశంకర్, సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



కావలిలో దేశభక్తి నాయకుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



ఆత్మకూరు: మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో..



ఆత్మకూరు: రవాణా శాఖ కార్యాలయంలో..



వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో..



ఉదయగిరిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో..



కలిగిరిలోని సంఘమిత్ర కార్యాలయంలో..



అనంతసాగరం పోలీస్‌స్టేషన్‌లో ..



అల్లూరు: గాంధీకి నివాళులర్పిస్తున్న ఎంపీపీ



మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో..

మువ్వన్నెల రెపరెపలు

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.



కావలిలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన చిన్నారులతో ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి, ఆర్డీఓ వంశీకృష్ణ

కావలి: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎం సన్నీవంశీకృష్ణ, ఐ లవ్ కావలి ప్రదేశంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గౌరవరంలోని ఆర్ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏసీసీ అధికారి జీ దొరబాబు జెండాను ఎగురవేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఉద్యోగ, ఉపాధి కల్పనా కేంద్రంగా కావలి

గణతంత్ర వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లతో రానున్న ఐదేళ్లలో కావలి ఉద్యోగ, ఉపాధి కల్పనా కేంద్రంగా మారనుందని, లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. పట్టణ జనాభా 7.5లక్షలకు పెరగనుందని, అందుకనుగుణంగా పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పెద్దపవనిరోడ్డులో కళుగోళ శాంభవి ఆలయం వద్ద రైల్వే అండర్ పాస్, కచ్చేరిమిట్టలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే ఉదయగిరిరోడ్డు నుంచి ముసునూరు–మద్దూరుపాడుల వద్ద జాతీయ రహదారిని కలిపేలా బైపాస్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పట్టణంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణానికి రూ. 16 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ. 1.70 కోట్లతో ఇందిరమ్మ కాలనీలో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలకు రూ.9.60 కోట్లతో తాగునీటి వసతులు కల్పించనున్నామని చెప్పారు. కావలి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ. 25 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.

బిట్రగుంట: బోగోలు మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై భోజ్యా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కడనూతలలోని ఆర్ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి, ప్రిన్సిపల్ పీవీఎస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కప్పరాళ్లతిప్పలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య పోరాట దృశ్యాలను ఆవిష్కరించారు.

అల్లూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రజనికాంత్, ఎంపీపీ శశిరేఖ, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కిషోర్ బాబు, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఉమామహేశ్వరరావు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ రవిజోసఫ్ జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

ఆత్మకూరు: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భూమిరెడ్డి పావని జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు. అనంతరం ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన ఆత్మకూరు, మర్రిపాడు, అనంతసాగరం, సంగం మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి పురస్కారాలను అందజేసి అభినందించారు. అలాగే పట్టణంలోని సివిల్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి బీ గాయత్రి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కే వేణుగోపాల్, పోలీసు స్టేషన్‌లో సీఐ జీ గంగాధర్, ఎస్సైలు ఎస్‌కే జిలానీ, బీ సాయిప్రసాద్, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ ఎం రాములు జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సీ గంగాప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు పాల్గొని జెండా వందనం సమర్పించారు. అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ శేఖర్, సోమశిల డివిజన్–4 కార్యాలయంలో డీఈ వెంకటరమణారెడ్డి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ–2 చలపతి జెండాను ఎగురవేశారు.

- పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణాధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సీహెచ్ అనంతలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ జరీనా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తెలుగుపండిట్ కే మధుసూదన్‌శర్మ హెచ్ఎం చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

చేజర్ల : మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ మురళి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలలిత, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ–2 మస్తానయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జే తిరుమలరావు జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

సంగం: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ షాలెట్, పీహెచ్‌సీలో వైద్యులు శ్రీనివాసులరెడ్డి, అశోక్‌కుమార్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, సంగం పోలీసు సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వేమారెడ్డి, ఎస్సై రాజేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సోమశిల: అనంతసాగరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

ఆత్మకూరురూరల్: మండల తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ భూమిరెడ్డి పావని జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు సుభాషిణి, శ్రీరామకృష్ణ, సుధీర్, మురళి, శ్యామసుందరరాజు, అనిల్‌కుమార్‌యాదవ్, సోమ్లా నాయక్, సుభద్ర, కృష్ణారెడ్డితో పాటు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది ప్రభాకర్‌రావు, సాయి కావ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లుకు పురస్కారాలను అందజేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, పంచాయతీరాజ్ డీఈ కార్యాలయంలో డీఈ ఏడుకొండలు, తెలుగుగంగ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్టీసీ డిపోలో డీఎం కరీమున్నీసా జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

అనుమసముద్రంపేట: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసన్నకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సైదులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

మర్రిపాడు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు.



ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం సమర్పిస్తున్న ఆర్డీఓ పావని

ఘనంగా గణతంత్ర వేడుకలు

ఉదయగిరి: ఉదయగిరిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి జే అంజయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్ర, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అప్పాజీ, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎస్ వెంకట్రావ్, గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ జీ కృష్ణారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణస్వామి, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు.

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కేతా శ్రీనివాసరెడ్డి జెండాను అవిష్కరించారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంగయ్య, బాలయ్య, కల్పన, తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీరప్రతాప్ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

కలిగిరి: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చొప్పా రవీంద్రబాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రత్యూషారెడ్డి, సంగమిత్ర కార్యాలయంలో ఎంపీపీ ఎం శిరీష జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

జలదంకి: మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మసూద్ అహ్మద్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల, విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీధర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ శైలజ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లతీపున్నీసా జాతీయజెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

వరికుంటపాడు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టీ హేమంత్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జీ వేణుగోపాల్‌రావు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రఘునాథ్, విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ రమణయ్య, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వీరభద్రయ్య జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పించారు.

దుత్తలూరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యనమల నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఆదిలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి ఎస్.వెంకటసుబ్బారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. పాఠశాలల్లోని విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కొండాపురం: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంపీపీ బొడ్డు అనూరాధ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు రవికుమార్, ఆనంద్‌రావు, పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్స్ హరిప్రసాద్ జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

సీతారామపురం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వసతి గృహాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో..



బిట్రగుంట: కప్పరాళ్లతిప్ప గురుకులంలో..



జలదంకి మండల పరిషత్ కార్యాలయంలో..



వరికుంటపాడు: తహసీల్దార్ కార్యాలయంలో..



దుత్తలూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



కొండాపురం: ఎంపీడీఓ కార్యాలయంలో..



సీతారామపురం: ఎంపీడీఓ కార్యాలయంలో..



చేజర్ల పోలీస్ స్టేషన్‌లో..



సంగం పోలీసు సర్కిల్ కార్యాలయంలో..



అనుమసముద్రంపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..

ఉత్తమ సేవలకు పట్టం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పలువురు రెవెన్యూ, పోలీసు అధికారులను పురస్కారాలు వరించాయి. నెల్లూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ పురస్కారాలను అందజేసి అభినందించారు.

–సాక్షి నెట్‌వర్క్



ఎస్పీ కృష్ణకాంత్ నుంచి పురస్కారం అందుకుంటున్న ఆత్మకూరు సీఐ గంగాధర్,



ఆత్మకూరు ఎస్సై ఎస్‌కే జిలానీ



కొండాపురం ఎస్సై వెంకట్రావు



ఉదయగిరి ఎస్సై కే ఇంద్రసేనారెడ్డి



కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ



సంగం ఎంపీడీఓ షాలెట్



ఉదయగిరి ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు



వీకేపాడు జేఏ సుబాహాని



దుత్తలూరు తహసీల్దార్ నాగరాజు



ఆత్మకూరు: సేవాపురస్కారాలు పొందిన ఆత్మకూరు డివిజన్ రెవెన్యూ సిబ్బందితో ఆర్డీఓ పావని

పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



సతీష్ తండ్రికి నగదు అందజేస్తున్న ఉపాధ్యాయుడు యానాదిరెడ్డి

చేజర్ల: ఆదూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పేద విద్యార్థి మల్లెల సతీష్‌కు ఇంటర్ విద్య నిమిత్తం సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు పీ యానాదిరెడ్డి రూ.40వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. అందులో భాగంగా పాఠశాలలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో రూ.10 వేలు నగదును విద్యార్థి తండ్రికి అందజేశారు. అలాగే పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి రూ.3వేలు నగదు అందజేశారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5వేలు నగదు అందజేస్తామని టీడీపీ నాయకులు ప్రకటించారు.

- టీకేపాడు ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో పదోతరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ఎంపీడీఓ విజయలలిత చేతుల మీదుగా పూర్వ విద్యార్థులు, ప్రవాసాంధ్రులు రూ.80 వేలు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. పూర్వ విద్యార్థులు మురళీధర్, పెంచలయ్య, ఉపాధ్యాయులు హరిబాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి పురస్కారాలు





ఎస్ఈ నుంచి పురస్కారాలు అందుకున్న లైన్ ఇన్‌స్పెక్టర్ పీసీ మస్తానయ్య ,లైన్‌మెన్ ఉదయ్ భాస్కర్

ఆత్మకూరురూరల్/సంగం: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఆత్మకూరు మండలం మహిమలూరు లైన్‌మన్ ఉదయ్‌భాస్కర్, సంగం లైన్‌ఇన్‌స్పెక్టర్ పీసీ మస్తానయ్యను పురస్కారాలు వరించాయి . నెల్లూరులోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ పురస్కారాలను అందజేసి అభినందించారు.

మోటార్ బైక్‌ల ఢీ - ఇద్దరికి గాయాలు

జలదంకి: స్థానిక పోలేరమ్మ గుడి సమీపంలో ఆదివారం రెండు మోటార్‌బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. చామదల పంచాయతీ కార్యదర్శి బుజ్జమ్మ, డిజిటల్ అసిస్టెంట్ కావలి వైపు నుంచి చామదలకు బైక్‌పై వెళ్తున్నారు. అదే సమయంలో జలదంకికి చెందిన యువకుడు బైక్‌పై పోలేరమ్మ గుడి వద్దకు వస్తున్నాడు. గుడి సమీపంలోకి వచ్చేసరికి రెండు బైక్‌లు ఢీకొన్నాయి. దీంతో బుజ్జమ్మతోపాటు డిజిటల్ అసిస్టెంట్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కావలిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

సచివాలయ ఉద్యోగుల తీరుపై సర్పంచ్ ఆగ్రహం

జలదంకి: జమ్మలపాళెం గ్రామ సచివాలయ ఉద్యోగుల తీరుపై సర్పంచ్ బుర్రి శ్రీవేణి ఆగ్రహం వ్యక్తం చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్పంచ్‌ను ఆహ్వానించకపోవడం..గ్రామ సచివాలయంలో 11 మంది సిబ్బంది ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే హాజరుకావడం..జాతీయ జెండాను ఆవిష్కరించకుండా కట్టి వదిలేయడంపై మండిపడ్డారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా చూడాల్సిన సచివాలయ ఉద్యోగులు ఇలా ప్రవర్తించడం మంచిదిదన్నారు. జిల్లా అధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులు తీరుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

22 మద్యం సీసాలు స్వాధీనం

ఉదయగిరి/జలదంకి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా డ్రైడే అయినప్పటికీ ఉదయగిరి, కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్ సిబ్బంది ఆదివారం దాడులు నిర్వహించారు. మర్రిపాడు మండలం చినమాచనూరులో 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కే మల్లెంకొండయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఉదయగిరి ఎక్సైజ్ సీఐ లక్ష్మణస్వామి తెలిపారు. అలాగే జలదంకి మండలం తొమ్మిదోమైలు గ్రామంలో గోచిపాతల మాధవరావు అనే వ్యక్తి వద్ద 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు కావలి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు.